నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | www.navatelangana.com

అరెస్టులతో భూముల్ని అమ్మలేరు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మూదం అరుణ్



అరెస్టయిన ఎస్ఎఫ్ఐ కార్యదర్శి, అధ్యక్షుడు

నవతెలంగాణ-కామారెడ్డి/జుక్కల్

ఉద్యమాలు చేయకుండా అరెస్టులు చేసి హెచ్‌సియు భూములను అమ్మలేరని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం నిలిపి వేయాలని తెలంగాణ సచివాలయం ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్‌ను, జుక్కల్‌లో జిల్లా అధ్యక్షుడు అజయ్ కుమార్‌ను గురువారం ఉదయం 5 గంటలకు అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అరెస్ట్ చేసి ఆ భూములను వేలం వేయలేరని తెలిపారు. ఎన్ని అరెస్టులు చేసినా ఉద్యమాల్ని మాత్రం ఆపలేరని, ఆ భూముల్ని అమ్మనీయకుండా అడ్డుపడటమే తమ లక్ష్యమన్నారు.

దళారులకు అమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-మద్నూర్

దళారులకు అమ్ముకొని మోసపోవద్దని, మద్దతు ధరను సద్వినియోగించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సింగిల్ విండో ద్వారా కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పొద్దు తిరుగుడు పంటకు క్వింటాలుకు రూ.7280 మద్దతు ధర కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, మండల అధ్యక్షులు దరాస్ సాయిలు, సీనియర్ నాయకులు హనుమాన్లు, మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్ సింగిల్ విండో కార్యదర్శి జే బాబు, మండల వ్యవసాయ అధికారి రాజు, మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ రామ్ చందర్, మండలంలోని ఏఈఓలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎడపల్లి: ఆకాశం మేఘావృతమవడంతో ధాన్యం కుప్పలు చేస్తున్న రైతులు

వరి ధాన్యానికి వర్షం దెబ్బ

ఉమ్మడి జిల్లాలో అకాల వర్షం | **పలుచోట్ల తడిసిన ధాన్యం** | **ధాన్యం కాపాడుకునేందుకు అవస్థలు పడ్డ రైతులు** | **పంట చేతికొచ్చిన వేల.. రైతులకు పరేషాన్**

నవతెలంగాణ-విలేకరుల బృందం

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో గురువారం ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. దీంతో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులు టార్పాలిన్లు కప్పేందుకు వర్షంలోనే తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

కామారెడ్డి : రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయంలో ఈ అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోతున్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా సుమారు 6 లక్షల ఎకరాల్లో వరి పంటను సాగు చేసినట్లు అధికారులు అంచనా వేశారు. అయితే ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఇటీవలే వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఇంకొన్ని చోట్ల పంట చేతికి రావాల్సి ఉంది. పంట చేతొకొచ్చే సమయంలో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దోమకొండ, బీబీపేట్, మాచారెడ్డి, భిక్కనూర్ తదితర మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు సుమారు గంట నుంచి రెండు గంటల పాటు కురవడంతో వరి పంట నేలకొరిగింది. పంట చేతికి వచ్చే సమయంలో తాము తీవ్రంగా నష్టపోయామని, ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

భీంగల్ రూరల్ : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం అకాల వర్షం కురిసింది. అకాల వర్షానికి మండల కేంద్రంలో ఆరబెట్టిన తడిసిపోయింది. ఆరబెట్టిన ధాన్యాన్ని టార్పాలిన్లు కప్పేందుకు రైతులకు అవస్థలు తప్పలేదు. ఆరబోసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా ఇటీవలే వరి కోతలు ప్రారంభించారు. సుమారు 30 శాతం వరకు పంట కోతలు పూర్తయ్యాయి. ఇంకా 70 శాతం వరి పంటను కోయాల్సి ఉంది.

ఎడపల్లి : మండలంలో గత రెండు రోజుల నుంచి చిరుజల్లులతో కూడిన వర్షం పడుతోంది. తాజాగా గురువారం తెల్లవారుజామున మండలంలో భారీ వర్షం కురిసింది. మండలంలో సుమారు 80శాతం రైతుల వరి పంటను కోతలు కోశారు. 20 శాతం పంట కోయాల్సి ఉంది. రెండు రోజుల నుంచి ఆకాశం మేఘావృత్తమవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని కుటుంబ మళ్లీ కుప్పలు చేయవలసి వస్తోంది. టార్పాలిన్లు కప్పి ఉంచుతున్నామని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పట్టాలు దొరక్క రైతులు అనేక ఇబ్బందులు..

ఎడపల్లి మండలంలో వరి ధాన్యం నూర్పిడి చేసిన రైతులకు కావాల్సిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు టార్పాలిన్లు అవసరం ఉండగా.. అవి దొరక్కపోవడంతో అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎడపల్లితో పాటు కుర్నాపల్లి మరికొన్ని గ్రామాలలో టార్పాలిన్లు విక్రయించే వారు ఉన్నప్పటికీ వారి వద్ద నుంచి ముందుగా ధాన్యం నూర్పిడి చేసిన రైతులు అద్దెకు తీసుకెళ్లారు. ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత తిరిగి పట్టాలు ఇచ్చిన వారికి తిరిగి ఇవ్వాల్సి ఉండగా మళ్లీ వర్షం పడడంతో రైతులు తమ ధాన్యానికి టార్పాలిన్లు కప్పి ఉంచడంతో టార్పాలిన్ల కొరత ఏర్పడిందని వ్యాపారులు చెబుతున్నారు.

రామారెడ్డి : మండలంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయింది. మండలంలోని రెడ్డిపేట, మద్దికుంట, రామారెడ్డి తోపాటు వివిధ గ్రామాల్లో కురిసిన వర్షానికి చేతుకొచ్చిన వరి ధాన్యం తడిసి ముద్దవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాల్లో తాటిపత్రాలను అందుబాటులో ఉంచాలని, కొనుగోళ్లను వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని అధికారులను, ప్రజాప్రతినిధులను రైతులు కోరుతున్నారు.



భీంగల్ రూరల్: ధాన్యం తడవకుండా టార్పాలిన్ కప్పుతున్న రైతులు

వర్ని : ఉమ్మడి వర్ని, మోస్రా, చందూర్, రుద్రూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో వరి కోతలు పూర్తయ్యాయి. ధాన్యాన్ని రోడ్లపై రాసులుగా పోసి ఉంచారు. మరి కొన్ని గ్రామాల్లో రైతులు తమ పంటను కోయాల్సి ఉంది. గత రెండు రోజుల పాటు వాతావరణంలో మార్పులు రావడం.. అక్కడక్కడ చిరుజల్లులు కురవటంతో రైతులు బిక్కుబిక్కుమంటున్నారు.

జుక్కల్ : మండలంలోని కౌలాస్ గ్రామంలో ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం కురిసింది. ఈ అకాల వర్షంతో యాసంగి పంటలకు నష్టం వాటిల్లినట్టు రైతులు తెలిపారు.



రామారెడ్డి: ధాన్యంలో వర్షపు నీరును ఎత్తివేస్తున్న రైతులు

వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- మే 24, 25, 26 తేదీల్లో బోధన్‌లో 'వికలాంగుల చట్టాలు-సంక్షేమ పథకాలపై' రాష్ట్ర సదస్సు
- 33 జిల్లాల నుంచి 500మంది ప్రతినిధులు హాజరు
- ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య



మాట్లాడుతున్న ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య

నవతెలంగాణ-నిజామాబాద్(బోధన్)

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మే 24, 25, 26 తేదీల్లో బోధన్ పట్టణంలో వికలాంగుల చట్టాలు-సంక్షేమ పథకాలపై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.బస్వరాజు పాటిల్ తెలిపారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాదు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గైని రాములు అధ్యక్షతన బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

వివరాలు మెయిన్‌లో..

పెన్షన్ బిక్ష కాదు.. హక్కు

- పార్లమెంట్‌లో ఆమోదించిన కొత్త పెన్షన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి
- నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా



మాట్లాడుతున్న ఈవిఎల్ నారాయణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

పార్లమెంట్‌లో ఆమోదించిన కొత్త పెన్షన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వం పెన్షనర్స్‌ను రెండు వర్గాలుగా విడదీసే చర్యలను వెంటనే మానుకోవాలని జిల్లా కార్యదర్శి మదన్మోహన్, కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు ఈవిఎల్ నారాయణ, నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ నిజామా బాద్ జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పెన్షన్‌కి సంబంధించి ఒక కీలకమైన చట్టాన్ని ఆమోదింపజేయడంతో గురువారం గాంధీ చౌక్‌లో గల బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ధర్నా కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా పెన్షనర్ యూని యన్ నాయకులు బిఎస్ఎన్ఎల్ సిజిఎంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రకా రంగా కొత్త పే రివిజన్ కమిషన్ అమలు తర్వాత ఎవరైతే రిటైర్ అయ్యారో వారికి మాత్రమే పెన్షన్ రివిజన్ ఉంటుం దని, పిఆర్‌సి అమలుకు ముందు పెన్షన్ పొందుతున్న వారికి పెన్షన్ రివిజన్ ఉండదని తేల్చిచెప్పిందన్నారు. ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు మాత్రమే అని అనుకుంటే పొరపాటని, దీనిని ఆటోమేటిక్‌గా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అమలుచేస్తాయని తెలిపారు. ఈ చట్టాన్ని అమలు చేయొద్దని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ధర్నాలకు పెన్షనర్ల సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సాయన్న, పోస్టల్ యూనియన్ రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు ప్రతాపరెడ్డి, హుస్సేన్, రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ల యూనియన్ నాయకులు మదన్ మోహన్, శిర్ప హనుమాడ్లు అద్దంకి ఉషాన్, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు సాయిలు, బంగారు గంగారం, బాల దుర్గయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పౌర సేవల సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి..

- ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ ధర్నాకు సంఘీభావం తెలిపిన సీపీఐ(ఎం)



మాట్లాడుతున్న సీపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు

పౌర సేవల సవరణ బిల్లును ఉపసంహరించుకో వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు తెలిపారు. గురువారం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ తలపెట్టిన ధర్నాకు నిజామాబాద్ జిల్లా సీపీఐ(ఎం) సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ క్రమక్రమంగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం ప్రైవేటీకరణ చేయడం గాని ప్రస్తుతం చూస్తున్నామని, ప్రపంచీకరణ విధానాలు వేగంగా అమలు చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. 10 సంవత్సరాలుగా బిజెపి పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడంలో శూన్యమని, దేశంలో ఎక్కడ ఉన్నది అక్కడే అన్నట్లు బిజెపి పాలన సాగుతుందన్నారు. జీవితాన్ని ధారబోసి పెన్షనర్స్‌కు విజయాన్ని సాధించిపెట్టిన డిఎస్ నకార ఆశయానికి, పెన్షనర్స్ హక్కులకు భంగం కలిగే విధంగా కేంద్రం ఈ చట్టాన్ని తేవడం గర్హనీయమన్నారు. 2026 జనవరికి ముందు ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్స్‌కు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు అందకుండా, 8వ వేతన సవరణలో పొందుపరిచేందుకు కుట్ర పన్నడాన్ని, దేశంలోని అన్ని పెన్షనర్ సంఘాలు తీవ్రంగా ఖండించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సీసీఎస్ బిల్లును వెంటనే రద్దు చేస్తూ, పాత విధానం కొనసాగించేటట్టుగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీసీఎస్ విధానాన్ని రద్దు పరిచేదాకా ఐక్య ఉద్యమాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులు, సెంట్రల్ గవర్నమెంట్ రిటైర్డ్ ఉద్యోగులు కలిసి బిజెపి ప్రభుత్వాన్ని ఓడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తీరు మార్చుకొని బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రేషన్ దుకాణాలలో స్టాక్ వివరాల పట్టికను ప్రదర్శించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-వర్ని



సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

చౌక ధరల దుకాణాలలో స్టాక్ వివరాలతో కూడిన పట్టికను విధిగా ప్రదర్శించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. గురువారం వర్ని మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని 8వ నెంబర్ రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. మొత్తం ఎన్ని కుటుంబాలు ఆహార భద్రతా కార్డులు కలిగి ఉన్నాయి, ఇప్పటివరకు ఎంతమందికి బియ్యం పంపిణీ పూర్తయ్యింది, ఇంకా ఎంతమందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాల గురించి రేషన్ డీలర్ కాశీరాంను ప్రశ్నించి, స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. రేషన్ షాపులోని బియ్యం నిల్వలు, వాటి నాణ్యతను పరిశీలించారు. స్టాక్ వివరాల పట్టిక కనిపించకపోవడంతో కలెక్టర్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేద కుటుంబాల వారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్న నేపథ్యంలో పారదర్శకత కోసం రేషన్ దుకాణాలలో తప్పనిసరిగా స్టాక్ వివరాల పట్టికను ప్రదర్శించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ షాపులలో విధిగా దీనిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తన వెంట ఉన్న డీఎస్ఓ అరవింద్ రెడ్డిని ఆదేశించారు. ఆయా షాపులకు ఎంత పరిమాణంలో బియ్యం నిల్వలు కేటాయించబడినాయి, ఎంత మంది కార్డులు కలిగి ఉన్నారు, ఎంత మందికి బియ్యం పంపిణీ పూర్తయ్యింది, ఇంకనూ ఎంత పరిమాణంలో బియ్యం స్టాక్ మిగిలి ఉంది తదితర అన్ని వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించేలా చూడాలన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు, అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, స్థానిక అధికారులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్..

వర్ని మండలం జాకోరా, జలాల్పూర్ గ్రామాలలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని సేకరించారు. ట్రక్ షీట్స్ వచ్చాయా, బిల్ టాగ్ అయ్యిందా, కొత్త గన్నీ బ్యాగులు అందాయా అని ఆరా తీశారు. గత ఏడాది ఇదే సీజన్‌లో ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, ఈసారి రైతులు ఎన్ని బస్తాల ధాన్యం తరలించేందుకు అవకాశం ఉందని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుంచి వివరాలు సేకరించారు. కొనుగోలు కేంద్రాలకు కాకుండా రైతులు ఎవరైనా ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్నారా? అని కలెక్టర్ ప్రశ్నించగా, అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉండడంతో కొంతమంది రైతులు ధాన్యం తడిచిపోతుందనే ఉద్దేశ్యంతో పచ్చి ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారని, అత్యధిక మంది కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తెస్తున్నారని స్థానిక అధికారులు సమాధానం ఇచ్చారు. తేమ కొలిచే యంత్రం ద్వారా ధాన్యం తేమ శాతాన్ని, క్యాలిపర్ సహాయంతో ధాన్యం నిర్ణీత కొలతలతో కూడి ఉన్నదా లేదా అని స్వయంగా పరిశీలించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా, సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని, అన్ని కేంద్రాలకు అవసరమైన మేర తూకం యంత్రాలను సమకూర్చాలని, గన్నీ బ్యాగుల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం నిల్వలను వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించేందుకు సకాలంలో లారీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలని అన్నారు. తరుగు, కోతలు వంటి వాటికి ఆస్కారం లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు.

కాగా, రోడ్లపై పెద్ద ఎత్తున ధాన్యం ఆరబెట్టడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం, కుప్పలుగా చేసి నిలువ ఉంచడం వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఖాళీ స్థలాలు, మైదాన ప్రాంతాలలో ధాన్యం ఆరబెట్టుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఒకవేళ ఖాళీ స్థలాలు అందుబాటులో లేని పక్షంలో, ధాన్యం కోతలు పూర్తయిన వరి చేలను ధాన్యం ఆరబెట్టుకునేందుకు వినియోగించుకునేలా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యం అందజేస్తున్నాం

- ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలి
- గ్రామాల్లో పారిశుధ్య పనులను నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నవతెలంగాణ-రామారెడ్డి



సన్నబియ్యం తూకం వేస్తున్న కలెక్టర్

లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యాన్ని చౌక ధార దుకాణాల ద్వారా అందజేస్తున్నా మని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో చౌక ధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 47శాతం సన్నబియ్యాన్ని పంపిణీ చేశామని, రామారెడ్డిలో 70శాతం పంపిణీ పూర్తయిందని తెలిపారు. లబ్దదారులతో నేరుగా మాట్లాడామని, సన్నబియ్యం పంపిణీ పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రేషన్ షాపులో నాణ్యత, తూకంలో వ్యత్యాసం ఉంటే వెంటనే సివిల్ సప్లై అధికారులను సంప్రదించాలని ప్రజలకు ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్మిస్తున్న మోడల్ హౌస్‌ను పరిశీలించారు. కన్నాపూర్ తండాలో ఇందిరమ్మ ఇండ్లకు కొబ్బరికాయ కొట్టి, ముగ్గు పోశారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులో ఎరువుల తయారీని పరిశీలించారు. అనంతరం రామారెడ్డి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. కలెక్టర్ వచ్చిన పారిశుధ్య పనులను నిర్వహించడం లేదని స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిపిఓ మురళి, డిఎల్‌పిఓ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్, హౌసింగ్ పీడీ విజయ్ పాల్‌రెడ్డి, డిఆర్డిఏ పిడి సురేందర్, తహసిల్దార్ ఉమా లతా, ఎంపీడీవో తిరుపతి, ఎంఈఓ ఆనంద్ రావు, ఆర్ ఐ రవికాంత్, ఏపీఓ ధర్మారెడ్డి, వ్యవసాయ అధికారిని భాను శ్రీ, ఏపీవో ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్ 2
శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | www.navatelangana.com

మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి పరామర్శ


కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎంపీపీలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని మనోహరాబాద్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కుటుంబాన్ని మాజీ ఎంపీపీలు మండల మాజీ కోఆప్షన్ మెంబర్ పరామర్శించినట్టు మండల మాల మహానాడు నాయకుడు రోడ్డ సాయన్న తెలిపారు. మనోహరాబాద్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ రోడ్డ సురేష్ ఇటీవల అనారోగ్యంతో మతిచెందగా మాజీ ఎంపీపీ అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ డికొండ హరిత శ్రీనివాస్, మండలం మాజీ కోఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఓ దర్శించారు.

మీసేవ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-(వేల్పూర్) భీంగల్‌రూరల్

వేల్పూర్ మండల కేంద్రంలో మీసేవ క్యాలెండర్‌ను గురువారం వేల్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంతోష్ ఆవిష్కరించారు. మండల ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా మీ సేవా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మీసేవ మండల అధ్యక్షుడు మొహమ్మద్ అమీర్ సోహైల్, ఉపాధ్యక్షులు సాయి కష్ణ, అలాగే మీ సేవా కేంద్ర నిర్వాహకులు శశికాంత్ సహా మండల మీసేవ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు పరిష్కరించాలి

- సిపిఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్
- మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని 36 వార్డులలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. గురువారం సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ.. పట్టణంలో కోతుల బెడద బాగా ఉందని, రాత్రిపూట కుక్కలు వీధుల్లో తిరుగుతు చిన్న పిల్లలను కరుస్తున్నాయని తెలిపారు. 1300 ప్లాట్‌లలో డ్రైనేజీ, రోడ్లు సరిగా లేవని, రాంనగర్ కాలనీలలో డ్రైనేజీ సరిగా లేక నీళ్లన్నీ ఆగిపోతున్నాయన్నారు. టీచర్స్ కాలనీ నుంచి రాజారాం నగర్ పోయే డిపెండెన్స్ స్కూలు వెనకాల ఉన్న రోడ్డు మొత్తం కొట్టుకుపోయి వాహనాలు వెళ్లలేని పరిస్థితి వుందని వెంటనే బ్లేడు బండితో సరి చేయాలని, రజరము నగర్ స్మశాన వాటికకు రోడ్డు వేయాలని కోరారు. యానం గుట్ట సుందరయ్య కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని, ఎన్ని సంవత్సరాలుగా నిరుపేదలు అక్కడే నివాసముంటున్నప్పటికి పలుమార్లు అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చిన సమస్య పరిష్కారం చేయడానికి కృషి చేయడం లేదన్నారు. పట్టణంలో ఖాళీగా ఉన్న స్థలాలకు రూ.5 లక్షలు లోను ఇస్తామని ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేసింది. ఇప్పటికీ ప్రారంభించలేదని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్డు లేని వారందరికీ రేషన్ కార్డు ఉగాదికి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది కానీ ఇప్పటికీ రేషన్ కార్డు ఇవ్వలేదని తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు రేషన్ కార్డు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కూతాడు ఎల్లయ్య, నాయకులు బొర్రా నాగరాజు సుజాత, నవీద్ భాయ్, లాల్యా నాయక్, రఫీ ఖాన్, శర్మ, రజియా సుల్తానా, రసీదా బేగం మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

పసుపు పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు


పరిశోధనా కేంద్రం సందర్శనకు వచ్చిన విద్యార్థులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రం శివారులోని ఆచార్య కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం, పసుపు పరిశోధన స్థానాన్ని జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం కల్లూరు మోడల్ స్కూల్ విద్యార్థులు గురువారం సందర్శించారు. పాఠశాలకు చెందిన 6,7,8,9 తరగతులకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు ప్రత్యేక వాహనాల్లో పరిశోధన స్థానం సందర్శనకు తరలివచారు. పసుపు పరిశోధన స్థానం సందర్శనకు విచ్చేసిన విద్యార్థులకు పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మహేందర్ పసుపు పంట సాగుపై అవగాహన కల్పించారు. పసుపులో లభించే కురుకుమిన్ పరీక్షించే విధానం, పసుపులో రకాలు, సాగు విధానం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త భాస్కర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, కల్లూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గెజిటెడ్ హెడ్మాస్టర్ల బదిలీలు చేపట్టాలి


బదిలీలు చేపట్టాలన ఫ్యాక్స్ పంపిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

వేసవి సెలవులలో మల్టీ జోన్ పదోన్నతుల కారణంగా ఉమ్మడి జిల్లాలో కాకుండా ఇతర జిల్లాలకు వెళ్లిన గెజిటెడ్ హెడ్ మాస్టర్ల జీరో సర్వీస్ బదిలీలు చేపట్టాలని నిజామాబాద్ జిల్లాలో శిక్షణా కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు డైరెక్టర్‌కు ఫ్యాక్స్ ద్వారా వినతి పత్రం పంపారు. అలానే నూతన మండలాల్లో మండల విద్యాధికారి పోస్టు మంజూరు చేసి జీహెచ్ యంయంఈఓ బదిలీలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, నిర్మల్, జగిత్యాల్, కరీంనగర్, కామారెడ్డి, మంచిర్యాల జిల్లాల లో పనిచేసే నిజామాబాద్ జిల్లాలో పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. గురువారం మండలంలోని కోనాపూర్, ఇనాయత్ నగర్, అమీర్ నగర్ గ్రామాలలో తొలివిడతగా ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ.. రైతులకు సంబంధించిన చివరి గింజ వరకు మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలకు రూ.2,320, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2300 చొప్పున చెల్లింస్తుందని తెలిపారు. అదేవిధంగా సన్న రకం ధాన్యానికి బోనస్ రూ.500 చొప్పున చెల్లించనున్నట్టు వివరించారు. త్వరలో మిగతా సెంటర్లను కూడా వరుస క్రమంలో ప్రారంభించనున్నట్టు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కోనా సమందర్ సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల రాజన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, ఐకెపి ఎపియం కుంట గంగాధర్, డైరెక్టర్లు జైడి శ్రీనివాస్, బానవత్ రాములు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యూఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని అడ్డుకోవటానికి విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేయటం సబబుకాదని యూఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ అన్నారు. గురువారం యుఎస్ఎఫ్ఐ నాయకులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు రోజుల నుంచి 400 ఎకరాల హెచ్‌సియు భూములను రాష్ట్ర ప్రభుత్వం లాక్కునే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హెచ్‌సియు విద్యార్థుల చేస్తున్న పోరాటానికి యూఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేసిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సియు భూముల విషయంలో పునరాలోచించుకొని, అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.

అంతర్జాతీయ భాషల, సంస్కృతుల సమ్మేళనానికి

ఇంగ్లీష్ భాషది ప్రధాన భూమిక

- వైస్ ఛాన్సలర్ టి.యాదగిరి రావు



మాట్లాడుతున్న వైస్ ఛాన్సలర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అంతర్జాతీయ భాషల, సంస్కృతుల సమ్మేళనానికి ఇంగ్లీష్‌భాష ప్రధాన భూమిక పోషిస్తుందని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు పేర్కొన్నారు. గురువారం తెలంగాణ యూనివర్సిటీలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ ప్రోగ్రాంను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ ప్రతిరోజు విద్యార్థులకు ఇంగ్లీషు భాష మీద శిక్షణ ఇస్తుందన్నారు. విద్యా వలన అనేక ప్రయోజనాలు ఉన్నా యన్నారు. అదేవిధంగా ఆధునిక కాలంలో ఇంగ్లీష్ విద్య వలన అనేక ప్రయోజనాలతో పాటు శక్తివంతమైన జ్ఞానాన్ని అందిస్తుందన్నారు. రోజురోజుకు ప్రపంచం గ్లోబల్ విలేజ్ గా మారడంతో ఇంగ్లీష్ భాష యొక్క ప్రాముఖ్యత పెరుగుతుందన్నారు. ఫలితంగా అంతర్జాతీయంగా విభిన్న సంస్కృతులకు, భాషలకు ఇంగ్లీష్ భాష ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. ఇంగ్లీషు భాష మీద, గట్టి పట్టు సంపాదించిన వారు ప్రపంచంలో ఎక్కడైనా సుఖంగా సంతోషంగా జీవించగలరన్నారు. ఇంగ్లీషు భాష నేర్చుకోవడం వల్ల వర్తమాన కాలంలో క్రిటికల్ థింకింగ్ ప్రాబ్లం సాల్వింగ్ నైపుణ్యాలు నిర్మాణాత్మకంగా పెరుగుతా యన్నారు .ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి మాట్లాడుతూ గ్రామీణ పిల్లలందరికీ సమగ్రమైన విషయ పరిజ్ఞానం ఉంటుందన్నారు. విష పరిజ్ఞానంతో పాటు ఇంగ్లీషు భాష మీద పట్టు సాధించడంతో అంతర్జాతీయ పోటీని ఎదుర్కొన వచ్చునని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ ప్రవీణ్ మామిడాల మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల సౌకర్యార్థం తెలంగాణ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ ను ఫలప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ లావణ్య, డాక్టర్ సమత డాక్టర్ స్వామి డాక్టర్ జోష్న వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంగ్లీష్ విభాగాధిపతి, సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.వి.రమణాచారి సమన్వయపరిచారు.

రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అన్ని అమలుచేస్తాం
- బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి


మోపాల్: ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, మార్కెట్ కమిటీ చైర్మన్

నవతెలంగాణ-భీంగల్‌రూరల్/మోపాల్/ఏర్గట్ల

భీంగల్ రూరల్: పట్టణ కేంద్రంలోని చేంగల్, బడా భీంగల్, రూపుల తండా, డిబి తాండ గ్రామలలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్, శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్ గురువారం పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్, ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, అహింసా, శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్మా గాంధీని స్మరించుకుందాం, రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడలేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అన్నారు. స్వతంత్ర సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, వారి పట్ల పార్లమెంట్ సాక్షిగా చులకన చేసి మాట్లాడిన విషయాలను తెలంగాణ ప్రజానీకానికి తెలపడానికి ఈ కార్యక్రమం ప్రారంభించినట్టు వివరించారు. కార్యక్రమంలో భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వేల్పూర్‌లో.. జై బాపూ జై భీమ్ జై సమ్విదాన్.


భీంగల్ రూరల్ (వేల్పూర్): వేల్పూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలో పాదయాత్ర చేశారు. వెంకటాపూర్, కోమన్ పల్లి, కుకునూర్, అంక్సాపూర్, పోచంపల్లి, పడగల్ గ్రామాల మీదుగా పాదయాత్ర చేపట్టారు. గౌతమ బుద్ధుడు స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్, మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్, జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పోరాటం స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పైన ఉందని అన్నారు.

మోపాల్: మండల కేంద్రంలో గురువారం రోజున రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అమలుపరచడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. ప్రపంచ దేశాల్లోకెల్లా భారతదేశం చాలా పెద్ద ప్రజాస్వామిక దేశం అని, దేశంలోని ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, ఆర్థిక సమానతలను తొలగించి దేశ సంపదను అందరికీ పంచాలని దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని చేపడుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేసి ప్రజలకు రాజ్యాంగం గురించి వివరిస్తూ చైతన్య పరచడమే దీని ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల నుంచి నియంతలా వ్యవహరిస్తున్నారని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ నియంతత్వ పాలనను అందిస్తున్నాడని కేవలం తన అధికార దాహం కోసం దేశాన్ని విభజించేంత కుట్ర చేస్తున్నాడని ఆయన ఘాటుగా విమర్శించారు. గాంధీ మార్గంలో శాంతియుతంగా పౌరహక్కులను కాపాడుకోవాలని, దేశాన్ని అనిచ్చిత శక్తుల నుండి దూరం చేయాలని ఆయన వివరించారు. రాజ్యాంగాన్ని ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు అందించడమే తమ ప్రధాన ధ్యేయమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి డెలికట్ శేఖర్ గౌడ్, లింగన్న, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, మండల అధ్యక్షుడు సాయి రెడ్డి, ఎన్‌డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు నిమ్మల మోహన్ రెడ్డి, గంగారెడ్డి, మాజీ విండో చైర్మన్ సూర్య రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ సర్పంచులు జలంధర్ రెడ్డి, గంగా ప్రసాద్, కిరణ్ రావు, సాయి కుమార్, తూర్పు రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని, రాజ్యాంగం వల్లే మనం సర్వ హక్కులు పొందామని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గుర్తుచేశారు. మండలకేంద్రంలో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ముగింపు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి హాజరయ్యారు. మొదటగా మండల కేంద్రంలోని స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి, పాదయాత్రగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ... బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతామని, ఎవ్వరు ఆందోళన పడే అవసరం లేదని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సోమ దేవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, మైనార్టీ మండలాధ్యక్షులు మునీరోద్దీన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


భీంగల్ రూరల్.. వేల్పూర్‌లో..


భీంగల్ రూరల్‌లో..


ఏర్గట్ల: మాట్లాడుతున్న పలువురు నాయకులు

ప్రెసిడెన్సీ హైస్కూల్ విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ప్రతిష్టాత్మక గౌరవం


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్

నవతెలంగాణ-మోపాల్

మోపాల్ శివారులో గల ప్రెసిడెన్సీ హైస్కూల్ విద్యార్థులు నేషనల్ స్పేస్ సొసైటీ (ఎన్ఎస్ఎస్) స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ అనే గ్లోబల్ పోటీలో పాల్గొని, ప్రతిష్టాత్మకమైన "యంగర్ హానరబుల్ మెన్షన్ " పురస్కారాన్ని అందుకున్నారు. విద్యార్థులు రూపొందించిన ఎయుఆర్ఏ ప్రాజెక్ట్‌కు ఎన్ఎస్ఎస్ నుండి ప్రత్యేకమైన గుర్తింపు లభించింది. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులు: జి. రిత్విక్ విరాట్, శిండే సాయి గణేశ్, ఏ. ఈశ్వర్ రెడ్డి, ఉషం నోవా ఫిలేమాన్, మిథిలేశ్ మహాజన్ విజయానికి ప్రధాన కారణం. విద్యార్థుల కఠిన ప్రయత్నం, గురువుల ప్రోత్సాహం, పాఠశాల నిర్వహణ మండలి సహాయం ఎనలేనిదని వారు తెలిపారు. ప్రెసిడెన్సీ హైస్కూల్ తమ విద్యార్థులకు ప్రగతి సాధనలో సహకరిస్తూ ఇలాంటి అంతర్జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించేందుకు ముందుండి ప్రోత్సహిస్తుందని ప్రకటించింది. ఏయూఆర్ఏ ప్రాజెక్ట్ ద్వారా, విద్యార్థులు భవిష్యత్తులో అంతరిక్ష నివాస వ్యవస్థలపై గొప్ప పరిశోధనలు చేసే అవకాశం పొందుతారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులకు ప్రతి ఒక్కరూ అభినందనలు తెలియజేశారు. ఈ గొప్ప విజయంపై పాఠశాల చైర్మన్ నల్ల సమంత రెడ్డి, ప్రిన్సిపల్ పవన్ కుమార్ విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు.

8న అఖిలభారత నిరసన దినం పాటించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్ఎస్ఎస్-బిజెపిల ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడండని, 8న అఖిలభారత నిరసన దినం పాటించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్ పిలుపును ఇచ్చారు. గురువారం పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో లిసిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్, బిజెపిలు దేశంలోని అన్ని ప్రాంతాల్లో, గ్రామాల్లో మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టి తమ రాజకీయ పబ్బం గడపడానికి ఔరంగ జేబు సమాధి పేరుతో ప్రజలను ముఖ్యంగా యువతను రెచ్చగొట్టే కార్యక్రమాలకు పూనుకుంటుందన్నారు. కొత్త విద్యా విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువకులు, కార్మికులు, రైతాంగం అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ, డివిజన్ కార్యదర్శి బి.దేవారం, జిల్లా నాయకులు ఆర్.రమేష్, ఎం.ముత్తెన్న, ఎస్.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

- సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు సారా సురేష్
- ఉపాధి హామీ పని ప్రదేశంలో సమావేశం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఉందని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా నిజామాబాద్ జిల్లా నాయకులు సారా సురేష్ అన్నారు. గురువారం మండలంలోని నాగపూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల వద్దకు వెళ్లి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడ్‌లుగా మార్చేసిందన్నారు. కేంద్రం దొడ్డి దారిలో తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను, విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉట్లూరి అశోక్, బషీర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ఎలక్షన్ అధికారులు సేరియల జగన్, కొత్తపల్లి రాములు గురువారం ప్రకటించారు. పోటీచేసే అభ్యర్థులు ఈ నెల 4, 5, 7వ తేది 4 గంటల లోపు నామినేషన్ వేయాలని, 8వ తేది నాడు నామినేషన్‌లో సవరణలు, ఫైనల్ ఓటర్ లిస్ట్ 4 గంటల లోపు ప్రకటిస్తామని, నామినేషన్‌ల ఉపసంవరణ, పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు, 9న 5 గంటలలోపు ప్రకటిస్తామని తెలిపారు. 11వ తేది శుక్రవారం ఎన్నికలు నిర్వహిస్తున్నామని అదే రోజు లెక్కింపు, గెలుపొందిన అభ్యర్థులను వివరాలు ప్రకటిస్తామని ఎలక్షన్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తెడ్డు నర్సయ్య, ఉపాధ్యక్షులు పోడేటి శంకర్, సెక్రటరీ డి.అరుణ్ కుమార్, న్యాయవాదులు పండిత్ కష్ణ నరేందర్, మోహన్, జగదీష్, శ్రీధర్, దేవన్న, కష్ణం రాజు, రమేష్, కిష్టయ్య, మురళీధర్, ప్రవీణ్, చరణ్, సురేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏషియన్ సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ ఛాంపియన్షిప్ క్రీడాకారులకు ఘనస్వాగతం



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కంఠేశ్వర్

ఏషియన్ సాఫ్ట్ బాల్ సబ్-జూని యర్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని జిల్లాకు విచ్చేసిన క్రీడాకారులకు ఘన స్వాగతం పలికారు. గత నెల 25 నుండి 31 వరకు పులి, నాన్ టౌన్, తైవాన్ దేశంలో జరిగిన సబ్-జూనియర్ (అండర్-15) ఏషియన్ సాఫ్ట్ బాల్ సబ్-జూనియర్ ఛాంపియన్షిప్ పోటీల్లో భారత జట్టు తరపున పాల్గొన్న జిల్లా క్రీడాకారులు నిశిత, జి వర్షిని,డి కీర్తన, ఆర్ సౌజన్య ఈరోజు జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్లో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, సంయుక్త కార్యదర్శి చిప్ప నవీన్ క్రీడాకారుల తల్లిదండ్రులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రీడాకారులను నిజామాబాద్ రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయిరెడ్డి అభినందించారు.

రెడ్డిపేటలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డి పేటలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి మంగళవారం నరేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడానికి జీపి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది భాను, గ్రామస్తులు డప్పురి రమేష్, నీల రాజు, తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని లింగంపల్లి, విట్టల్‌వాడి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అనంతరం కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణలక్ష్మి చెక్కులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాసంక్షేమమే ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో శామప్ప, మల్లప్ప పటేల్, సంజీవ్, రేషన్ డీలర్ రమేష్, మాజీ సర్పంచ్ జాగోర్, నాయకులు మోహన్, మష్టాజి, ఉత్తంరావు తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

తొలి అమరుడు.. దొడ్డి కొమురయ్య

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

కామారెడ్డి : భూమికోసం, భుక్తికోసం, బానిస బంధాల నుంచి, వెట్టి చాకిరి విముక్తి కోసం నడుం బిగించి తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహిఁచారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో కొమురయ్య చిత్రపటానికి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నైజాం కుట్రలతో చిందిన దొడ్డి కొమరయ్య రక్తంతో తెలంగాణ రక్త సిక్తమైందని, బాంచెన్ దొర కాల్ మొక్తా అంటూ దొర పెత్తనంలో నలిగిన వాళ్లను బందూకులు చెత బట్టి పోరాడే దిశగా నడిపించిన ధీరుడు కొమురయ్య అని కొనియాడారు. నిజాం పాలకులు చేసే చేసే దాష్టికాలను భరించలేక నిజాం పాలన సమయంలో నల్గొండ జిల్లాలో భాగంగా ఉన్న కడివెండిలో పేదలు, సామాన్యుల బతుకులు, భూమి, పంట, పశువులు, పారే నీళ్లపైనా జనాలకు హక్కులు ఉండేవి కావు, పటేల్, పట్వారీల దుర్మార్గాలతో ప్రజలు ఎన్నో


కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కష్టాలు ఎదుర్కొన్నారని వివరించారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామాన్ని కేంద్రంగా చేసుకొని ప్రజలతో వెట్టిచాకిరి చేయించుకుంటూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటాలకు కడవెండిలో నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ దాష్టికాలకు స్వస్తి పలికేందుకు పీడిత ప్రజలు ఎర్ర జెండా నీడలో పోరుబాట పట్టారన్నారు. భూమి కోసం.. భుక్తికోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం.. ఆనాడు కడవెండిలో అంకురార్పణ జరిగిన పోరాట చరిత్ర ప్రపంచంలోని పీడిత ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిందన్నారు. 19 సంవత్సరాల వయసులో 1946 జూలై 4న గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ఆంధ్ర మహాసభకు జై అంటూ నినాదాలు చేసే క్రమంలో కాల్పులు జరిపిన క్రమంలో ముందు వరుసలో ఉన్న కొమురయ్య పొట్టలో బుల్లెట్లు దూసుకెళ్లడంతో ఆ మహనీయుడు నేలకొరిగాడని ఈ సందర్భంగా గుర్తుచేశారు. తెలంగాణకు స్వేచ్ఛా వాయువులు ప్రసాదించిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తిని రగిలించిన దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) చందర్ నాయక్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిని స్రవంతి, సహాయ వెనుకబడిన అభివృద్ధి అధికారి చక్రధర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నరేష్, పవన్, స్వప్న, సునీత, రాజేశ్వర్ మిగతా ఆఫీస్ సిబ్బంది గొల్ల కురుమల సంఘం నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు పోచయ్య, మంజుల, స్వామి,జిల్లా ప్రచార కార్యదర్శి వెంకయల రవికుమార్, గ్రామ అధ్యక్షులు భూపాల్, గ్రామ ఉపాధ్యక్షులు మైపాల్, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మి మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పాపనోళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలోని గొల్లపల్లి, పోసానిపేటలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య తొలి అమరుడని, ఆయన ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల మల్లేష్, మహేష్, నరేష్, లింగం, సత్యం, చెలిమెటి గంగాధర్, పల్లె శ్రీను, నరేష్, రాజలింగం, పల్లె బీరయ్య, ధర్ని మల్లేష్, పల్లె నరేష్, వీడీసీ చైర్మన్ సాకలి సాయిలు, గాండ్ల ప్రవీణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో వరి పంటకు ఊరట.. రైతుల్లో ఆనందం

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంతో పాటు, ఆయా గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో యాసంగి వరి పంటలకు ఊరట లభించిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

నాగన్నగారి మెట్ల బావిలో పూడికతీత పనులు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గల నాగన్నగారి మెట్లబావిలో గురువారం పూడికతీత పనులు ప్రారంభించినట్టు ఎంపీడీవో నరేష్ తెలిపారు. డిఆర్‌డిఓ పిడి మండల ప్రత్యేక అధికారి సురేందర్ ఆదేశానుసారం జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా కూలీల చేత మెట్ల బావిలో పేరుకుపోయిన పూడికతీతను తీయనున్నట్టు వివరించారు. ఆయన వెంట ఎంపీఓ మలహరి, ఏపీవో నరేందర్ క్షేత్ర సహాయకులు కూలీలు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఆర్టీసీ నూతన డిఎం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి ఆర్టీసీ డిఎంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న కరుణశ్రీ గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కరుణశ్రీ గతంలో పరిగే ఆర్టీసీ డిఎంగా పనిచేసే బదిలీపై గురువారం కామారెడ్డి ఆర్టీసీ డిఎంగా పదవి బాధ్యతలు చేపట్టారు.


పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఎం

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని అచ్చంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని నర్సింగ్ రావుపల్లి, గొర్గల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ కయ్యం నరసింహారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి ధాన్యాన్ని సకాలంలో రైతులు వరి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని, తేమశాతం 15 కంటే ఎక్కువగా ఉండదని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు. సన్నం వడ్లకు, దొడ్డు వడ్లకు సపరేటు కాంటలు వేయడం జరుగుతుందని ఆయన రైతులకు సూచించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, నిజాంసాగర్ మండల మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి దుర్గారెడ్డి, మాజీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ కరుణాకర్‌రెడ్డి, సంఘం సీఈఓ సంగమేశ్వర్‌గౌడ్, డైరెక్టర్లు విట్టల్‌గౌడ్, కాశయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శివాజీ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-పిట్లం

యువత ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అంతర్గావ్ కరణ్ మహారాజ్ కొనియాడారు. గురువారం మండలంలోని ఖంబాపూర్ గ్రామంలోని చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని కరణ్ మహారాజ్ చేతుల మీ దుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరాఠా యోధులు భారత్ మాత ముద్దుబిడ్డ కోట్లాదిమంది భారతీయులకు స్ఫూర్తి ప్రదాత అని అంతర్గావ్ కరణ్ మహారాజ్ కొనియాడారు. శివాజీ మహారాజ్ ప్రజలపై చూపిన ప్రేమా భిమానాలు, ఆయన ధీరత్వాన్ని యువత అలవ ర్చుకోని నేటి సమాజంలో శాంతియుతంగా నడుచుకోవాలని ఆయన సూచించారు. జిల్లా ఆర్య క్షత్రియ ఉపాధ్యక్షులు మనోహర్ దాదా, గ్రామ ఆర్య క్షత్రియ అధ్యక్షులు గుండెరావు, ఉపాధ్యక్షులు పాండురావ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ దేశాయ్, నాయకులు వీర్ సంగప్ప దేశాయ్, గ్రామ ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం


చైర్మెన్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ గురువారం మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పూల బొకేను ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మద్ది చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణ సదుపాయం కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తుడుం జీవన్, పార్టీ నాయకులు ఉన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

- మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

మద్నూర్ : రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షులు ధరాస్ సాయిలు అన్నారు. గురువారం మండలంలోని చిన్నశక్కర్గ, సలాబత్పూర్, కెలూర్ గ్రామాల్లో పాద యాత్రలు చేపట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సౌజన్య రమేష్, వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పటేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమాన్ స్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంత్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడ్వాయి : జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండలంలోని బ్రాహ్మణ పల్లి, కాళోజివాడి, గ్రామాల్లో చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంక టరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించినట్టు మండల అధికార ప్రతినిధి మహమ్మద్ షౌకత్ అలీ తెలిపారు. రాజ్యాంగం పరిరక్షణకు పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ బండారు సంజువ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, మేకల రాజు, సంతాజి గారి సుధాకర్ రావు, కోఆర్డినేషన్ సభ్యులు పైడి రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మణ చారి, రాజు వీర్, గైని శివాజీ, టి మోహన్ రెడ్డి,ఏ శ్రీకాంత్, లింగం, డి సంతోష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పొతంగల్ (కోటగిరి) : కోటగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎత్తొండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. సన్నాహక సమావేశం ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీలో కుల, మత భేదం లేకుండా ఎలాంటి వర్గాలు లేకుండా పార్టీని ముందుకు నడిపించాలని షేక్ తయ్యబ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఇంచార్జి జావేద్ అక్రమ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షహీద్ హుస్సేన్, మాజీ నిజామాబాద్ జిల్లా డెలికేట్, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపా ధ్యక్షులు ఖాదర్, ఎఎమ్‌సి చైర్మెన్ హనుమంతు గైక్వాడ్, మాజీ ఎంపీటీసీ సలీం భాయ్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కామారెడ్డి : కామారెడ్డి మండలంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గూడెం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో షాబ్దీపూర్, క్యాసంపల్లి, ఇస్రోజీవాడి గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జైసంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ బూని వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు.

కాంగ్రెస్ పాదయాత్రకు అనూహ్యస్పందన

రెంజల్ : మండలంలోని దూపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సందాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 8 గంటలకు గ్రామంలో ప్రజా సంక్షేమ పథకాల గురించి గడపగడపకు వివరిస్తూ, ప్రచారం చేపట్టారు. అనంతరం దూపల్లి నుంచి దండి గట్ట వరకు పాదయాత్ర నిర్వహించి గ్రామంలో గడపగడపకు ప్రచారం చేపట్టారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ పథకాలపై దృష్టి సారించిందన్నారు. అనంతరం కల్లాపూర్ గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ జెండాను గ్రామ అధ్యక్షులు సాయినాథ్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి సుమన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొబిన్ ఖాన్, జావిద్ ఉద్దీన్, సిహెచ్ రాములు, ధనుంజయ్, జి సాయిరెడ్డి, సాయిబాబాగౌడ్, డైరెక్టర్ శ్రీనివాస్, అంజయ్య, బాబన్న, సోనారి గంగాధర్, ఒడ్డెక్క మోహన్, చరణ్ సింగ్, రామ్ చందర్, ఎంఎల్ రాజు, శ్రీనివాస్, యోగేష్, గణేష్ నాయక్, లింగం, కార్తీక్, యువజన మండల అధ్యక్షుడు గైనీ కిరణ్, శంషుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కిడ్నీ మార్పిడి చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును గురువారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-భిక్కనూర్

ఈనెలలో జరిగే వార్షిక పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని ఎంఈఓ రాజా గంగారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని భాగిర్థిపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలు దగ్గర పడ్డ నేపథ్యంలో విద్యార్థులు చక్కగా చదువుకొని పై చదువులకు వెళ్లాలని సూచించారు.

ద్విచక్ర వాహనాల చోరీ విఫలం

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలో 5 ద్విచక్ర వాహనాలు గుర్తు తెలియని దుండగులు చోరీకి ప్రయత్నించి విఫలమయ్యారు. బుధవారం అర్ధరాత్రి తెలంగాణ తల్లి చౌరస్తాలో వాహనాల తాళాలు పగలగొట్టారు. దీంతో బాధితులు ఉదయం లేచి చూసేసరికి తాళాలు పగిలిపోయి ఉండడం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అర్ధరాత్రి పెట్రోలింగ్ ముమ్మరం చేసి దొంగతనాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే వ్యాపారస్తులు తమ దుకాణాల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలని సూచిస్తున్నారు.

ఫిష్ ఫండ్‌తో లాభాలు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్మాణాలు చేస్తున్న ఫిష్ ఫండ్, ఫాంఫండ్ నిర్మాణాలు చేసుకుంటే రైతులు అనేక లాభాలున్నాయని జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్మాణం చేస్తున్న ఫిష్ ఫండ్ నిర్మాణాన్ని ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఫిష్ ఫండ్ నిర్మాణం వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని చేపల పెంపకంతో రైతులకు ఆర్థికంగా లాభపడతారని అన్నారు. ఫిష్ ఫండ్‌లో చేపలు వదిలే వ్యర్థాలు పంటలకు ఎరువుగా ఉపయోగపడుతుందని, భూసారం పెరిగి పంటలు బలంగా వేపుగా పెరుగుతాయని తెలిపారు. అదేవిధంగా నిల్వ ఉన్న నీటిని పంట పొలాలకు అత్యవసర సమయంలో ఉపయోగించుకోవచ్చని, వర్షపు నీరు ఫాంపాండ్‌లో నిల్వ చేయడం వలన భూగర్భజలాలు పెంపొందించడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడినట్టు ఉంటుందని ఆయన అన్నారు. ఫాంపండ్, ఫిష్ ఫండ్‌తో గ్రామాలలో రైతులు ఆర్థికంగా బలపడడమే కాకుండా ఎక్కువ లాభాలు పొందవచ్చని, ఒక్కొక్క ఫాంఫండ్ మూడు లక్షల రూపాయలపైనే ఉపాధి హామీ పథకంలో అందజేయడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సలబత్పూర్ గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్రలు నిర్వహించిన సందర్భంగా ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరాస్ సాయిలు, సలబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే గ్రామాభివృద్ధి

నవతెలంగాణ-ఎడపల్లి

పరిసరాల పరిశుభ్రతతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని వార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురికి కాలువలో శుభ్రం చేయించారు. శ్రీ రామ మఠం వద్ద ఉన్న మురికి కాల్వలు, పిచ్చి మొక్కలను జీపి పారిశుధ్య కార్మికులు తొలగించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామంలోని 14 వార్డుల్లో చెత్త, మురికి కాలువలను శుభ్రం చేయించారు.

ముగిసిన పది పరీక్షలు

నవతెలంగాణ-సదాశివనగర్

పదవ తరగతి పరీక్షలు గురువారంతో ముగిశాయి. వృత్తి విద్య పరిక్ష నిర్వహించినట్టు మండల విద్యాధికారి యూసఫ్ తెలిపారు. 91 మంది విద్యార్థులు వృత్తి విద్య పరీక్షలు రాసినట్టు పేర్కొన్నారు. ఈ పరీక్షకు విద్యార్థులు అందరూ హజరైనట్టు వివరించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష నిర్వహించినట్టు పేర్కొన్నారు.

డోంగ్లి మండల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ-మద్నూర్

డోంగ్లి మండల అభివృద్ధికి ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని, డోంగ్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి రూ.50లక్షల నిధులు మంజూరు చేశారని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ తెలిపారు. గురువారం డోంగ్లి మండల కేంద్రంలో సిసి రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివాజీ పటేల్, దీన్ దయాల్, అరుణ్ పటేల్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని కోడిచెర్ల గ్రామంలోని డాక్రా సంఘ ఆధ్వర్యంలో మహిళలు ఐకెపి సెంటర్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. డాక్రా మహిళా సంఘ అధ్యక్షురాలు పోషవ్వ, డ్వాక్రా సంఘ మహిళలు, డాక్రా గ్రూప్ మహిళా సంఘాలు కలిసి కొటిచర్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ సెంటర్ బసవంతరావు, సాయిబాబా, కోటగిరి సాయిబాబా, రమా మేడం, మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల శంకర్, ఉమ్మడి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి వెంకటరెడ్డి, కోడిచెర్ల మాజీ సర్పంచ్ ఇరువంతరావు పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే మదన్ మోహన్

నవతెలంగాణ-సదాశివనగర్

సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులను, మహిళలను ఆర్థికంగా ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. గురువారం సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని సహకార సంఘం నూతన కార్యాలయం,వాణిజ్య దుకాణాల సముదాయాలను ప్రారంభించారు.గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు, పురుగు మందులు అందచేయడమే కాక రైతులు తమ పంటను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున లక్షల రూపాయలు బడ్జెట్ కేటాయిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ కృషితో నేడు సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. సహకార సంఘాలను వాణిజ్యపరంగా కూడా అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సహకార సంఘం అధ్యక్షులు రమేష్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు సదాశివరెడ్డి, ఉపాధ్యక్షులు పశుపతి, మండల పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు లింగాగౌడ్, సిడిసి చైర్మన్ ఈర్షద్దుదిన్, ఏంఏసీ వైస్ చైర్మన్ రాజారెడ్డి, సీఈఓ భైరయ్య, సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మద్దికుంట ఆలయాన్ని దర్శించుకున్న డీఎస్పీ యాకూబ్ రెడ్డి దంపతులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంటలో వెలసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం డిఎస్పి(ఏఆర్) మంజుల-యాకూబ్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ దంపతులకు శాలువాతో సన్మానించి, స్వామివారి జ్ఞాపికతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోజారి లచ్చిరెడ్డి, ఆలయ పూజారి గణేష్ స్వామి, మూడ బాలేశం, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు బిజేపీ పార్టీ మండల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకానికి సంబంధించి మెజారిటీ ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని కిలోకు రూ.40 చొప్పున రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం చెల్లిస్తున్న సన్నబియ్యం పంపిణీతో రేవంత్ సర్కారుపై పడే భారం పది రూపాయలు మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షులు మల్లయ్యాల సుభాష్, సంజీవ్, హన్మాండ్లు, అశోక్, ప్రేమ్ సింగ్, రమేష్, పండరి, కృష్ణపంతులు, అశోక్, ధర్మేంద్ర, బాబులాల్, నాందేవ్, పండరి, గొర్రె శివ, శ్రీనివాస్‌గౌడ్, భాను చందర్‌గౌడ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీతో నిరుపేదల్లో ఆనందం

- ఏఎంసి వైస్ చైర్మన్ పరమేష్ పటేల్

నవతెలంగాణ-మద్నూర్

సన్న బియ్యం పంపిణీతో నిరుపేదల్లో ఆనందం వ్యక్తమవుతుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ అన్నారు. గురువారం డోంగ్లి మండలం మోగా గ్రామంలోని రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సంగ్రామ్ పటేల్ హనుమంత్, పటేల్ రవి, పటేల్ సుధాకర్‌గౌడ్, మోహిన్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు

వడదెబ్బపై అవగాహన


కరపత్రాలను విడుదల చేస్తున్న ఇన్‌స్పెక్టర్

నవతెలంగాణ-ఆర్మూర్

ఆరోగ్య చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడదెబ్బపై అవగాహన కరపత్రాలను మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వివేకానందరెడ్డి కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వడ దెబ్బ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలు తయారుచేసిన ఆరోగ్య చైతన్య వేదిక ఆర్మూర్ డివిజన్ కన్వీనర్ జక్కుల మోహన్‌ను అభినందించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది నవీన్, మనోజ్ జగన్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజారోహణం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని గుంజిలి గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ అంజనేయ సమేత ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ మదవనంద సరస్వతి స్వామి, శ్రీశ్రీశ్రీ మంగి రాములు మహారాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. శ్రీ సీత రామ లక్ష్మణ ఆంజనేయ సహిత ధ్వజస్థంభయంత్ర విగ్రహ ప్రతిష్ఠ, పూజలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలకు శ్రీ సీత రామ కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ విఠల్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షులు గోపు రంజిత్ కుమార్, గంగయ్యా, కిరణ్, శేఖర్, ఒద్దేన్న, శంకర్, హన్మండ్లు, శ్రీనివాస్,సాయిలు, మహేష్, రాజు, ప్రసాద్, గంగాధర్, పోశెట్టి, మనోజ్, క్రాంతి యూత్, డార్లింగ్ యూత్, యంగ్ స్టార్ యూత్, ప్రజలు, మహిళలు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

- కోన సముందర్ సింగిల్ విండో చైర్మన్ సామా బాపురెడ్డి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-విలేకరుల బృందం

కమ్మర్‌పల్లి: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ సామా బాపురెడ్డి అన్నారు. మండలంలోని కోన సముందర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో కోన సముందర్, నర్సాపూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ సామ బాపురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2300 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రతి రైతు వరికి 17 శాతం మ్యాచర్ వచ్చేటట్టు చూడాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్, కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెడి మధులత, సొసైటీ కార్యదర్శి కిషోర్, దుంపల అంజయ్య మిట్టు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.


నవీపేట్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్


కమ్మర్‌పల్లిలో..

మాక్లూర్: మండలంలోని చిక్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి గురువారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం పరిశీలించి రైతులతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకుని వడ్ల తూకంను పరిశీలించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బుర్రోళ్ల అశోక్, డైరెక్టర్లు దయాకర్ రావు, ప్రసాద్, సొసైటీ కార్యదర్శి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

నవీపేట్: రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరను పొంది సద్వినియోగం చేసుకోవాలని నాగేపూర్ సొసైటీ చైర్మన్ శైలేష్ కుమార్ అన్నారు. మండలంలోని నాగేపూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి మద్దతు ధరతో పాటు బోనస్ ను పొందాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, గ్రామ పెద్దలు మహిపాల్, సాయన్న, గంగాధర్, పోశెట్టి, సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని బాడ్సి, ముదక్‌పల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. రైతుని రాజు చేయ డమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమని తెలిపారు. కార్యక్ర మంలో సొసైటీ వైస్ చైర్మన్ రాధా కిషన్, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, డైరెక్టర్లు పృథ్వీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభకు కమిషనర్‌కు ప్రశంస పత్రం అందజేత


ప్రశంశాపత్రం అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-ఆర్మూర్

2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూళ్లలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు మున్సిపల్ కమిషనర్ రాజు గురువారం ప్రశంస పత్రం అందుకున్నారు. హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లోగల మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సి డి ఎం ఏ ఐఏఎస్ అధికారిని శ్రీదేవి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మున్సిపల్ కమిషనర్‌ను అభినందించారు.

ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

నవతెలంగాణ-ముప్కాల్

అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ 25 శాతం రాయితీ గడువు పొడిగించినట్టు ఎంపీవో గౌస్ మోహినోద్దీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 31 గడువు ముగియగా, ప్రజల అభిప్రాయం మేరకు గడువును ఈ నెల 30 వరకు పెంచినట్టు వెల్లడించారు. ఏప్రిల్ 30 లోపు నిర్ణీత రుసుం చెల్లిస్తే 25 శాతం రాయితీని పొందవచ్చని పేర్కొన్నారు. ఈ విషయంను మండల ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు..

జెసిబి, ఐదు ట్రాక్టర్లు సీజ్

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని ఫతేపూర్ గ్రామ శివారులోని చెరువు దగ్గర ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న జెసిబి, ఐదు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ గౌడ్ గురువారం తెలిపారు. డ్రైవర్లు, ఓనర్లపై మండల ఆర్ఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

త్వరితగతిన సర్టిఫికెట్లను జారీ చేస్తున్నాం : తహసిల్దార్



నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్ర ప్రభుత్వం గత నెల 25న శ్రీకారం చుట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుదారులకు ఆదాయ కుల ధృవీకరణ పత్రాల జారి ప్రక్రియ త్వరితగతిన చేస్తున్నట్లు తహసిల్దార్ నడిమెట్ల సత్యనారాయణ గురువారం తెలిపారు. ఈ పథకంపై ఆసక్తి కలిగిన యువత దరఖాస్తు చేసుకునేందుకు తొలుత ఐదవ తేదీని తుది గడువుగా పేర్కొనగా ప్రభుత్వం 14వ తేదీ వరకు పొడిగించిందని తెలిపారు.

రిమార్క్ లేకుండా ఉద్యోగ విరమణ చేయడం గొప్ప విషయం

- సీపీ సాయిచైతన్య
- ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందికి వీడ్కోలు



ఉద్యోగ విరమణ సర్టిఫికెట్ అందజేస్తున్న సిపి

నవతెలంగాణ-కంఠేశ్వర్

పోలీస్ శాఖలో మార్చు 31న పదవి విరమణ చేసిన కె. రాఘవేందర్ రావ్-ఎఎస్ఐ, టౌన్ 4 పోలీస్ స్టేషన్ గారు పోలీస్ శాఖలో (43) సంల సర్వీసుపూర్తి చేసి పదవి విరమణ చేశారు. ఈ మేరకు గురువారం పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించి శాలువాతో సత్కరించి పదవి విరమణ సర్టిఫికెట్ అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య-ఐపీఎస్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఎంతో పనిఒత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా ఉద్యోగ విరమణ చేయడం ఎంతో గొప్పవిషయమని అన్నారు. డిపార్ట్‌మెంట్‌కు చేసిన సేవలు ఎంతో ఘననీయమని, ఎలాంటి అవసరం వచ్చిన ఎల్లవేళలా సహాయపడుతామని తెలిపారు. పోలీస్ కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంటు శంకర్, రిజర్వు ఇన్‌స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండలంలోని గగ్గుపల్లి, మచర్ల గ్రామంలో పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం-2 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వేణు ప్రసాద్ గగ్గుపల్లి, మచర్ల గ్రామ కార్యదర్శులు కిషోర్, నసీర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ ఆశయాల సాధనలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ కార్యదర్శులు కిషోర్, నసీర్ మాట్లాడుతూ.. విద్యా వాలంటీర్ల సేవలను అభినందిస్తూ, గ్రామ సమస్యలపై చైతన్యం కల్పించేందుకు ఈ శిబిరం దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో అబ్బార్ సింగ్, శ్యామ్, జాన్ సుకుమార్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, నారాయణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగర్‌ను నిలిపి వేయాలి

- సీపీఐ (ఎంఎల్) న్యూడేమోక్రసి జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆపరేషన్ కగర్‌ను వెంటనే ఆపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడేమోక్రసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్ భవన్‌లో పోస్టర్స్ ఆవిష్కరణ చెయ్యడం అనంతరం జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగర్‌కి వ్యతిరేకంగా ఏప్రిల్ 8వ తారీఖున హైదరాబాదు లో ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. చత్తీష్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివాసులపై జరుగుతున్న హింస, దౌర్జన్యాలు, ఎనౌకౌంటర్ పేరుతో జరుగుతున్న హత్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగర్ పేరుతో సహజ సిద్ధంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టేందుకే ఆదివాసులను అవసరమైతే బలవంతంగా ఖాళీ చేయించి ఆ వనరులన్నీ బిజెపి అనుకూల కార్పొరేట్ శక్తులకు ఇవ్వడం కోసం కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఆదివాసుల జీవించే హక్కుని నిరాకరిస్తుందని, భారత రాజ్యాంగం ద్వారా వారికి ఇచ్చిన హక్కులను అమలు చేయకుండా చట్టాలను తుంగలో తొక్కుతున్నారని, తక్షణమే ఆపరేషన్ కగర్‌ను నిలుపుదల చేయాలని అడివి ప్రాంతాల్లో నెలకొల్పుతున్న సైనిక బేస్ క్యాంపులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హత్యలను ఆపాలని, ఎన్కౌంటర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం దారుణ మారణ ఖండను మానుకోవాలని బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని అన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా 2026 మార్చి నాటికి నక్సలైట్లు మావోయిస్టులను నిర్మూలిస్తామని రాజ్యాంగానికి చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారన్నారు. కోర్టులు కూడా సుమోటోగా కేసు తీసుకొని నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలకు నిరసనగా ఏప్రిల్ 8న జరిగే ప్రజా ధర్న కార్యక్రమానికి మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, ప్రజాస్వామిక వాదులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై ఎన్డీఏ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనను ఎండగట్టాలని కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య పార్టీ నాయకులు సాయిబాబా, ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు శివకుమార్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురికి జైలు శిక్ష

10 మందికి జరిమానా

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురు వ్యక్తులకు జైలు శిక్ష పడిందని పదిమందికి జరిమానా విధించారని నిజామాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రసాద్ గురువారం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందిని ట్రాఫిక్ ఏసిపి నారాయణ ఆధ్వర్య ంలో ట్రాఫిక్ సిఐ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించారు.అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ముందర హాజరుపరచగా 10 మందికి రూ.14,500 జరిమానా విధించి మరో ఐదుగురు వ్యక్తులు దుబ్బకు చెందిన కామ్‌లే వంశీ, పవన్‌నగర్ చెందిన అబ్దుల్ సాజిద్, చౌకన్‌పల్లి కాంట్టికి చెందిన రాథోడ్ ఇరమ్మన్, న్యాల్‌కల్‌కు చెందిన మునుపెల్లి ఉదయ్ కిరణ్, మొక్కేడకు చెందిన అమూల్ జింకన్వాడు అనే వ్యక్తులకు రెండు రోజులు శిక్ష పడిందని వివరించారు.

గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చౌటి శ్రీనివాస్(35) బుధవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం మేడిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఎస్ జిటి ఉపాధ్యాయునిగా శ్రీనివాస్ విధులు నిర్వర్తిస్తున్నారు.

6న శ్రీరామనవమి ఉత్సవాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 6న ఆదివారం శ్రీరామనవమి ఉత్సవాలు స్థానిక ఖిల్లా రఘునాథ రామాలయంలో ఘనంగా ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గురు ప్రసాద్, కార్యదర్శి మారయ్య గౌడ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఆదివారం నాటి ఏర్పాట్లను కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయానికి మఠాధిపతి ఆచార్య రామానుజదాస, శ్రీ వైష్ణవ గంగోత్రి మాహరాజ్ విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి కమిటీ వారితో కార్యక్రమ వివరాలను తెలుసుకున్నారన్నారు. శ్రీరామనవమి రోజు స్వామి వారి అభిషేకం, కళ్యాణం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా కమిటీ సభ్యులు హరి ప్రసాద్, కిషన్, నాని పంతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మికుల శ్రమ దోపిడి చేస్తున్న పాలకులు

- 2వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్న పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని,రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వటం లేదని, కేవలం 9500 ఇచ్చి ఏళ్ల తరబడి వారిని శ్రమ దోపిడీ చేస్తున్నదని పీఎఫ్ కానీ, ఈ ఎస్ ఐ లేదని, మేము అధికారం లోకి వస్తే వెంటనే పర్మినెంట్ చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని నాటి ప్రతిపక్ష నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పేర్కొందని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యాయులు వెంకన్న పేర్కొన్నారు. రాష్ట్ర మహాసభ పోస్టర్ లను గురువారం డిచ్ పల్లి లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5న నారాయణ పేట్ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టియుటిఐ అనుబంధం) రాష్ట్ర 2వ మహాసభలలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వటం లేదన్నారు. కేవలం 9500 ఇచ్చి సంవత్సరాల తరబడి వారిని శ్రమ దోపిడీ చేస్తుందని, పీఎఫ్ కానీ, ఈఎస్ఐ కానీ లేదని అన్నారు. మేము అధికారంలోకి వస్తే వెంటనే పర్మినెంట్ చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని నాటి ప్రతిపక్ష నేటి అధికార కాంగ్రెస్ పార్టీ కార్మికుల సమ్మే సందర్భంగా ఇచ్చిన హామీ పదిహేను నెలలు గడుస్తున్నా కూడా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. కనీసం ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రతి రెండు నెలలకు ఒక సారి వేతనాలకోసం కార్మికులు ఆందోళనలు చేయవలసిన దుస్థితి వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు సుశీల, నరేష్, శ్రీకాంత్, నవిన్, సాయిలు, సాయి కూమార్, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండలం, దేగం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "సర్వ శిక్ష అభియాన్" ప్రాజెక్టులో భాగంగా సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి యాదగిరి, ఆలూర్ మండల అధ్యక్షుడు సూర్య శ్రీకాంత్,ఆర్మూర్ నియోజకవర్గ కన్వీనర్ పాలెపు రాజు, గ్రామ విడిసి పెద్దలు, స్కూల్ కమిటీ చైర్మన్ సుదర్శన్, గంగాధర్, భోజన సెక్రటరీ శ్రీనివాస్, ఏఈ మారుతి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బిజెపి

- బాల్కొండ నియోజకవర్గ పర్యవేక్షకుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేస్తుందని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమ బాల్కొండ నియోజకవర్గ పర్యవేక్షకుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని అమీర్ నగర్, నర్సాపూర్, ఈనాయత్ నగర్, సర్పంచ్ తాండ గ్రామాల్లో జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ రచయిత అంబేద్కర్ పై, స్వాతంత్ర ఉద్యమం రథసారథి మహాత్మా గాంధీపై నీచంగా వ్యాఖ్యలు చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఉమ్మడిగా మరో సత్యాగ్రహాన్ని చేయాలని రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారన్నారు. ఈ మేరకు గ్రామ గ్రామాన పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత దేశం నేడు విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటుందని, గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ, అప్రజాస్వామ్య పాలన సాగిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీస్కోని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తుందని విమర్శించారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాల రాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నింటిపైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారన్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడి పైన ఉన్నదన్నారు. ప్రజలంతా ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుంబించాలని కోరారు. అనంతరం సర్పంచ్ తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయంలో సేవలాల్ మహారాజ్ కు, జగదంబ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ చైర్మన్ బాదావత్ తారచంద్ నాయక్, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి, జిల్లా కార్యదర్శి తక్కూరి దేవేందర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కుల రాజన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్, కొమ్ముల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సంజీవ్, సుతారి రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాకేష్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గణేష్, ఎఎంసి డైరెక్టర్ రాముల నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-ఆర్మూర్

జాతీయ స్థాయిలో రెండు దశల్లో జరిగే ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ ఎగ్జామ్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనపర్చినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు నందిపాటి గురువారం తెలిపారు. ఈ ఒలింపియాడ్ ఎగ్జామ్‌లో 4వ తరగతి చదువుతున్న మహాస్విన్ పవర్ గ్రాండ్ ప్రైజ్ లెనోవా ల్యాప్ టాప్ గెలుపొందారు. 207 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యి ప్రత్యేక బహుమతులను, బంగారు పతకాలను గెలుపొందారు. అర్హత సాధించిన 207 మందిలో 11 మంది ట్యాబ్, స్మార్ట్ వాచెస్, ఇతర బహుమతులు గెలుపొందారు. 133 మంది బంగారు పతకాలు గెలుపొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పట్టణ పేరు నిలబెట్టి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏ జీ ఎం సతీష్ రెడ్డి ప్రిన్సిపల్ ముత్తు, కో ఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, ప్రసన్న, డీన్ రాకేష్, సి ఇన్చార్జి రాజేశ్వర్ పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

పదవ తరగతి కలిసి చదువుకున్న మిత్రుడు చనిపోతే వారి కుటుంబానికి మిత్రులు మేమున్నామంటూ ఆపన్న హస్తం అందించారు. బాల్కొండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2001-2002 బ్యాచ్ పదవ తరగతి చదివిన ఇత్వార్‌పేట్ గ్రామానికి చెందిన ఎలిగేటి శివానంద్ (38) నెల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో అకాల మరణం చెందాడు. శివానంద్ తల్లిదండ్రులు ఆరు సంవత్సరాల క్రితమే చనిపోయారు. శివానంద్ పీజీ పూర్తి చేసి ప్రైవేట్ ఉద్యోగం చేసేవాడు. శివనందుకు ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న 10వ తరగతి మిత్ర బృందం ఈ వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యారు. వారి కుటుంబానికి ఆసరాగా తమ వంతు సహాయం సహకారం అందించాలనుకున్నారు. పదవ తరగతి మిత్రబృందం కలిసి 40 వేల రూపాయలు గురువారం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

బార్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

• ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లాలో 4 పునరుద్ధరింపబడని (నాన్ రిఫెండెబుల్ చీశీఅ-తీవఅవషవఎ) బార్ల స్థానంలో 4 బార్లు (నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో-3, ఆర్మూర్ మున్సిపాలిటీ -1) ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి గురువారం తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తగిన ధ్రువ పత్రాలతో సుభాష్ నగర్‌లోని ఎక్సైజ్ సూపరింటెండ్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. నిర్ణీత నమూనాలో నింపిన దరఖాస్తు ఫారం, రూ.లక్ష ఛాలన్ (నాన్ రిఫెండెబుల్), ఆధార్ లేదా పాన్ కార్డుతో సెల్ఫ్ డిక్లరేషన్, మూడు పాస్ పోర్టు సైజు ఫోటోలు. ఏప్రిల్ 26 సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తు చేసుకొవచ్చన్నారు. ఏప్రిల్ 29 ఉదయం 11.00 గంటలకు సుభాష్ నగర్‌లోని తమ కార్యాలయంలో కలెక్టర్ డ్రా తీస్తారని వెల్లడించారు. సందేహాల నివృత్తి కోసం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

హెూరా హెూరీగా అధ్యాపకుల క్రీడలు

పాల్గొన్న వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



తెలంగాణ యూనివర్సిటీ వార్షికోత్సవం సందర్భంగా గురువారం జరిగిన అధ్యాపకుల వాలీబల్ క్రీడా పోటీలలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు ఏ-టీంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి బి-టీంగా ఆడిన హెూరా హోరి క్రీడలలో వైస్ ఛాన్సలర్ టీం గెలుపొందింది. ఈ కార్యక్రమంలో వర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, స్పోర్ట్స్ డైరెక్టర్ డా. జీ.బాలకిషన్, వర్సిటీ పిఆర్ఓ డైరెక్టర్ డా.పున్నయ్య, డాక్టర్ నాగరాజు పాత, డాక్టర్ అబ్దుల్ కవి, డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ గంగా కిషన్, డాక్టర్ శరత్, డాక్టర్ స్వామి, డాక్టర్ రాజేష్, రాజేష్ నేత, ధ్యాపకేతరులు పాల్గొన్నారు.

బాల్‌భవన్‌లో అడ్మిషన్లు పూర్తి..?

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బాల భవన్‌లో అడ్మిషన్లు పూర్తిఅయ్యాయని అక్కడి అధికారులు తెలపడంతో అడ్మిషన్లు కోరే విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరురోజులముందే అడ్మిషన్లు పూర్తి అయ్యాయని, అడ్మిషన్లు తీసుకునే వారి పేర్లను ముందుగానే నమోదుచేసుకున్నామని బాల్ భవన్ సూపరింటెడెంట్ తెలపడంతో అక్కడికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదనకు గురయ్యారు.. అడ్మిషన్లకోసం దరఖాస్తు ఫారాలను విషయమై అధికారులను అడుగగా తెలియదని బదులిచ్చారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

• ఏప్రిల్ 8వరకు గడువు

• 2న ప్రారంభం.. 3న క్లోజ్

• ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు



రెండురోజుల్లోనే అడ్మిషన్లు..

మార్చి29, ఏప్రిల్ 1న దరఖాస్తు ఫారాలకోసం వెళ్తే ఏప్రిల్ 2నుండి ఇస్తామని తెలిపారని, కానీ బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి వెళ్తే దరఖాస్తు ఫారాలు లేవు.. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రావాలని అధికారులు తెలిపారని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఏప్రిల్ 3న వెళ్తే మాత్రం 500 దరఖాస్తు ఫారాలకు సంబంధించి పేర్లు నమోదు చేసుకున్నామని చెప్పారని, ఈనెల 8వరకు గడువు ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నా పేర్లు, ఫోన్ నెంబర్లను రాసి పెట్టుకున్నామని చెప్పడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అధికారులు దీని పైన దష్టి సారించకపోవడం వల్ల ఇటువంటి సమస్య తలెత్తిందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. పూర్తి సమాచారాన్ని బాల్ భవన్ కార్యాలయంలో నోటీసు బోర్డులో ఏర్పాటు చేయలేదని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నించగా అవి అన్ని చెప్పడానికి ఖాళీగా లేమని సమాధానం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఒకేరోజు అడ్మిషన్లు పూర్తి..

బాల్‌భవన్‌లో అడ్మిషన్లు పొందుటకు ఏప్రిల్ 2 నుండి అడ్మిషన్ ఫారంలు లభించునని నోటీస్ బోర్డ్‌లో అతికించారు. కానీ ఏప్రిల్ 3 తేదీ మధ్యాహ్నానికి 500 అడ్మిషన్లు అయిపోయాయి. దరఖాస్తు ఫారాలు లేవని సమాధానం చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విస్మయానికి గురయ్యారు. ఒక రోజే దరఖాస్తు ఫారాలు ఇస్తామని ముందుగానే తెలిపిఉంటే 2న వచ్చేవారమని అంటున్నారు. ఈ విషయంపై మార్చి 29 న వస్తే ఏప్రిల్ 2వ తేదీ నుండి అడ్మిషన్ ఫారాలు ఇస్తామని అక్కడి అధికారులు చెప్పారని విద్యార్థుల తల్లిదండ్రులకు అంటున్నారు. 2వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు వెళ్తే దరఖాస్తు ఫారాలు ఈరోజు కొన్ని పంపిణీ చేశామని, మిగతావి ఏప్రిల్ 3న మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇస్తామని బదులిచ్చారని, 3న మధ్యాహ్నం ఒంటిగంట సమయాన్నికి వెళ్తే దరఖాస్తు ఫారాలు ఇచ్చేశామని, వారి పేర్లను నమోదు చేసుకున్నామని, అక్కడ ఉన్న అధికారులు బదులిచ్చారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-పిట్లం

సన్న బియ్యం పథకం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కంబాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ దేశాయ్ అన్నారు. గురువారం మండలంలోని కంబాపూర్ గ్రామంలో నాయకులతో కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు. పేదల అభ్యున్నతికిగాను కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటూ వారి అభివృద్దే లక్ష్యం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వీర్ సంగప్పదేశాయ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ముందుకెళ్లాలి

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



నివాళ్లుఅర్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ అనుసరణీయమని వక్తలు పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. కలెక్టరేట్‌లో ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకలకు అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సహాయ అధికారి నర్సయ్య, సి.గంగాధర్, కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి తొండకూరు దేవన్న, సలహాదారు మోపాల్ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు స్త్రీనిధి రుణాలు



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-భీంగల్ రూరల్

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవడానికి మహిళా సంఘం నుంచి స్త్రీనిధిలోన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. గురువారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణం కొరకు లబ్ధిదారులను మహిళా సంఘాల సభ్యులు ప్రోత్సహించాలని కోరారు. అనంతరం పల్లికొండ గ్రామంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, తహసీల్దార్ షబ్బీర్ ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తేమ 17శాతం ఉండేలా చూసుకొవాలన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, సీసీ లలిత, రఘు, నర్సయ్య, గ్రామ కార్యదర్శులు రాకేష్, రామ్ మోహన్, విడిసి సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడిగా అఫ్రోజ్ ఎన్నిక

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండలాధ్యక్షునిగా అఫ్రోజ్‌ను ఎన్నుకున్నారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో మండల స్థాయి మైనార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడిగా లింగంపేట్ మాజీ సర్పంచ్ అఫ్రోజును కార్యకర్తల సమక్షంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సలీం, ప్రధాన కార్యదర్శిగా మదర్ పాషా సద్దాం ఖదీర్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా ఇర్ఫాన్‌ను ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు బూర నారాగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనార్టీ సెల్ రఫీయొద్దీన్, పట్టణ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, మాజీ మండలాధ్యక్షుడు ఎల్లమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్, యువత అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, దుశెట్టి అశోక్, మాజీ ఎంపిటిసి ఏదుల్ షానూర్, మండల మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో నీటికి కటకట

• నీటి కోసం ఇబ్బంది పడుతున్న పట్టణ ప్రజలు
• అడుగంటిన బోరు బావులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలో దేవునిపల్లి, అశోక్‌నగర్, కాకతీయనగర్, వినాయక్‌నగర్ తదితర కాలనీలో తీవ్ర నీటి ఇబ్బంది ఏర్పడడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఒక్కొక్క కాలనీలో ఇంటి యజమానులు ఇంటిని నిర్మించుకునే సమయంలో సుమారు 1000 ఫీట్ల వరకు బోరుబావులను తవ్వుకున్నారు. నేడు ఆ బోరు బావుల నుంచి నీరు రాకపోవడంతో మున్సిపల్ నుంచి వచ్చే నీటిపైనే ఆ కాలనీల ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. మున్సిపల్ అధికారుల సైతం అనుకున్న దానికంటే నీటిని తక్కువగా సరఫరా చేయడంతో తమకు నీటి కోసం ఇబ్బందులు తప్పడం లేదని ఆయా కాలనీ ప్రజలు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మే నెలలో మాత్రమే నీటి సమస్య ఉండేదని ఈ సంవత్సర మాత్రం రెండు నెలల ముందుగానే తమ బోరు బావులలో నీరు ఇంకిపోవడంతో నీటి కష్టాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం మున్సిపల్ నుంచి వచ్చే నీరు సరిపోవడంలేదని ఒక్కొక్క ఇంటికి నాలుగు డ్రమ్ముల నీటిని అందించాలని కాలనీవాసులు కోరుతున్నారు. కేవలం వినాయకనగర్ కాలనీలోనే సుమారు 200 కుటుంబాలు ఉంటాయని, ఈ కాలనీకి గోదావరి పైప్‌లైన్ కొన్ని గల్లీలకు మాత్రమే ఉన్నాయని, అందులో కూడా నేడు నీళ్లు సరిగా రావడం లేదన్నారు. మున్సిపల్ అధికారుల స్పందించి మిషన్ భగీరథ నీరైనా తమ కాలనీకి వచ్చే విధంగా చూడాలని కోరారు.



ట్యాంకర్ నీటిని పట్టుకుంటున్న కాలనీవాసులు

బాలుడు అదృశ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్



నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బాలుడు అదృశ్యమైనట్టు ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి గురువారం తెలిపారు. ఎస్‌హెచ్‌వో వివరాల ప్రకారం.. కోటగిరికి చెందిన పూజ కూలిపని చేస్తూ జీవనం సాగించేది. ఈమె తన అత్త శాంత (90) మామ మారుతి (70) మార్చి 31న సాయంత్రం రంజాన్ సందర్భంగా డబ్బులు ఆడుక్కోడానికి నా కొడుకు వాగ్మారి సంతోష్ (12) నిజామాబాద్ బోధన్ బస్టాండ్‌కు వచ్చారు. సంతోష్ అత్తమామలతో బయటకు వెళ్ళొస్తానని చెప్పి తిరిగి రాలేదు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు ఒకటవ పోలీస్ స్టేషన్ 8712659714, 9441058289 సమాచారం ఇవ్వాలని తెలిపారు

బోధన నైపుణ్యాలను పెంపొందించాలి

• డీఈవో రాజు

నవతెలంగాణ-తాడ్వాయి

బోధన నైపుణ్యాలను పెంపొందించాలని కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అన్నారు. మండలంలోని కృష్ణాజీవాడి పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో పాల్గొని మాట్లాడారు. బోధన నైపుణ్యాలను, పరిజ్ఞానాన్ని పెంపొందించాలని, నిర్మాణాత్మక సంగ్రహణాత్మక, మూల్యాంకనం, మదింపు, అభ్యాసన అభివృద్ధి కార్యక్రమాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లాలోని తాడ్వాయి, లింగంపేట్, ఎల్లారెడ్డి, నిజాంసాగర్, పిట్లం, మద్నూర్, జుక్కల్, మహమ్మద్‌నగర్, రాజంపేట్, డోంగ్లి మండలాల్లో తెలుగు భాష ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన 94 మంది ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణలో సూచించారు. కోర్సు అంశాలు కార్యక్రమాల వివరాలు మండల విద్యాశాఖ అధికారి రామస్వామి వివరించగా 8,9,10, తరగతుల విద్యార్థుల టెక్స్ట్ బుక్స్ అంశాలపై అకాడమి మానిటరింగ్ అధికారి వేణుగోపాల్ శర్మ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో రిసోర్స్ పర్సన్లు పవన్‌కుమార్, బసవంతరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీవో రాజు

రూ.7.50లక్షల ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన అరవింద్ కూతురు పి.అయాన్ని వినికిడి లేమితో బాధపడుతూ హైదారాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. ఆపరేషన్‌కు ఎక్కువ మొత్తంలో డబ్బు ఖర్చు అవుతుందని వైద్యులు వెల్లడించారు. వైద్యఖర్చులకోసం అరవింద్ కుటుంబీకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ను సంప్రదించారు. వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.7లక్షల 50వేల ఎల్‌ఓసి చెక్కును మంజూరు చేయించారు. ఎల్‌ఓసి పత్రాన్ని కాంగ్రెస్ నాయకులు గురువారం అరవింద్ కు అందజేశారు.

శివాజీ మహారాజుకు ఘన నివాళి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా నాందేవ్‌వాడ శివాజీ చౌక్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ వీరత్వానికి తల్లి జిజియా బాయ్ గొప్ప స్ఫూర్తి, చిన్నతనం నుంచే ఆయనను శత్రువులను ఎదిరించేలా తీర్చిదిద్దారని కొనియాడారు. "ఉక్కు నరాలు, ఇనుప కండరాలు, వజ్ర సంకల్పం" కలిగిన యువతనే భవిష్యత్తు భారతదేశాన్ని నిర్మించగలరని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రం సుదీర్, మాస్టర్ శంకర్, సంజయ్ పురోహిత్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన మైనార్టీ మండలాధ్యక్షుడు

నవతెలంగాణ-లింగంపేట్



శాసనసభ్యులు మదన్మోహన్‌రావును గురువారం సాయంత్రం కామారెడ్డిలోని ఆయన నివాసంలో లింగంపేట్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అఫ్రోజ్‌తో పాటు తన అనుచరులతో ఎమ్మెల్యేను కలిశారు. పుష్ప గుచ్చం అందజేసి పూలదండ వేసి శాలువా కప్పి ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు రఫీ ఉద్దీన్, మండల కోఆర్డినేట్ అధ్యక్షులు దశరథ నాయక్, ఇర్ఫాన్, యూత్ మండలాధ్యక్షులు రామకృష్ణ, దురిశెట్టి అశోక్, మాజీ ఎంపీటీసీ ఏదుల్ కొలగారి రాజు ఉన్నారు.

ఎన్‌ఎఫ్‌బీఎస్ సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-ముప్కాల్

'జాతీయ కుటుంబ ప్రయోజన పథకం' (ఎన్‌ఎఫ్‌బీఎస్) కు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో నరేష్ ఆనంద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో అర్హులైన లబ్ధిదారులు ఇట్టి విషయాన్ని గ్రహించాలని సూచించారు. ప్రాథమిక జీవనాధారాన్ని కోల్పోయిన కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందుని వెల్లడించారు. ప్రాథమిక జీవనాధార కుటుంబ యజమాని మృతి చెందినట్లయితే వారి వయస్సు 18 నుంచి 60 ఏళ్ల లోపు ఉండాలని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రూ.20వేల ఆర్థిక సాయం అందజేయనున్నట్టు తెలిపారు. అర్హులైన వారు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు..

ధాన్యం కొనుగోలుపై అవగాహన

నవతెలంగాణ-రామారెడ్డి

వరి ధాన్యం కొనుగోలుపై మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిపిఎం రమేష్ మాట్లాడుతూ.. వరి ధాన్యం కొనుగోలు విధానంపై, ట్యాబ్ ఎంట్రీపై అవగాహన కల్పించామని, మండలంలో 11 ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మద్దికుంట, బట్టు తాండ, జగదాంబ తండా, స్కూల్ తాండా, రెడ్డిపేట్, గొడుగు మర్రితాండ, కన్నాపూర్ తాండ, ఇసన్నపల్లి, గిద్ద, మోషన్‌పూర్, గోకుల్‌తాండ కార్యక్రమంలో ఏపీఎం ప్రసన్నకుమార్, ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్, సీసీలు, మండల సమైక్య అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో గురువారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ రావు ఆదేశానుసారం గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మనగిరి నాగరాజు మాట్లాడుతూ.. సిసి రోడ్డు పనులు నిర్మాణం చేపట్టడం వల్ల శాశ్వతంగా సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కాలనీవాసులు గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ కమిటీ సభ్యులు మణిగిరి నాగరాజు, పోల్కంపేట్ గ్రామ అధ్యక్షుడు కళాలి అజయ్‌గౌడ్, గ్రామ పంచాయతీ సెక్రటరీ అశ్వక్, యూత్ అధ్యక్షుడు తలారి సాయిబాబా, తలారి శ్రీనివాస్, సంజురెడ్డి, శివయ్య, యాదగిరి, మసుల శివయ్య, కీసరి అజయ్, లంబాడి భద్రు, మసుల క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీతో నిరుపేదల్లో ఆనందం

• ఏఎంసి వైస్ చైర్మన్ పరమేష్ పటేల్

నవతెలంగాణ-మద్నూర్

సన్న బియ్యం పంపిణీతో నిరుపేదల్లో ఆనందం వ్యక్తమవుతుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ అన్నారు. గురువారం డోంగ్లి మండలం మోగా గ్రామంలోని రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సంగ్రామ్ పటేల్ హనుమంత్, పటేల్ రవి, పటేల్ సుధాకర్‌గౌడ్, మోహిన్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు

డిఏలు, పీఆర్సీలను వెంటనే ప్రకటించాలి

- కాంగ్రెస్ మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయాలి
- టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్ కుమార్ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడిన నాలుగు వాయిదాల డీఏను, జులై 2023 నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీని అడగొద్దని, అవి కావాలంటే నెలనెలా జీతాలే ఇవ్వలేమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించటాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండించింది. ఉద్యోగులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వారికి న్యాయంగా రావాల్సిన బకాయిలను లేదా వారు దాచుకున్న సొమ్మును వారికి తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నారని టిపిటిఎఫ్ స్పష్టం చేసింది. కాంగ్రెసు పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో నిర్దిష్ట గడువుతో పలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. సగం మంది ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మాత్రమే నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వడం మినహా మరే సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలలు సమయమిచ్చామని, ఈ కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, నూతన పథకాలకు వేల కోట్ల రూపాయలు కేటాయించి అమలు చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతనాలు, బకాయిలకు డబ్బులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వం, ప్రజల్లో భాగంగా ఉన్నారని, వారి సమస్యలను



పరిష్కరించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఐదు నెలల క్రితం ఉద్యోగ సంఘాల జెఏసి ప్రతినిధులతో జరిపిన సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కారం చేస్తామని, ఈ లోగా ఆర్థిక భారం లేని సమస్యలను శాఖలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి స్వయంగా హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు కానీ ఇప్పటివరకు ఏ శాఖ ప్రతినిధులతోనూ మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరగలేదని పేర్కొన్నారు. ఆర్థిక, ఆర్థికేతర అనే తేడా లేకుండా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని టిపిటిఎఫ్ ఆరోపించింది. ఈ ధోరణి ప్రభుత్వానికి మంచిది కాదని, సాధారణ ఉద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తి తీవ్రమై పోరాటానికి దారితీసే అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ డిమాండ్ చేసింది. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ సురేష్, ప్రధాన కార్యదర్శి పూదారి అరవింద్, ఏఎంవో బాలకృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారిని పి.అశోక్ ను కలిసిన టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ సురేష్ ప్రధాన కార్యదర్శి పూదారి అరవింద్ జిల్లాలో సమస్యలను జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. పదవ తరగతి మూల్యాంకనం కన్నా ముందే పాత బాకీలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మూల్యాంకనంలో ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలని, అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి, ఆసక్తి లేని వారికి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

సన్నబియ్యంలో అధిక వాటా కేంద్రానిదే

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ



సన్నబియ్యంలో అధిక వాటా కేంద్రా నిదేనని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ అన్నారు. గురువారం నాందేవ్‌వాడ మున్సిపల్ జోనల్ కార్యాలయం పక్కన 21వ రేషన్ షాప్‌లో నిర్వ హించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గరీబ్ అన్న కళ్యాణ్ యోజన పథకం కింద దేశ వ్యాప్తంగా సుమారు రూ.80 కోట్ల మందికి ఉచిత రేషన్ బియ్యం, గోధుమలు సరఫరా చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 96 లక్షల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కరికి 5కిలోల బియ్యం ఉచిత ంగా కేంద్రమే ఇస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే ప్రతి రేషన్ కార్డు పైన నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని, అలాగే ప్రతి రేషన్ షాప్‌లో నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని డిమాండ్ చేసారు. తెలంగాణాలో దాదాపు 30 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అర్హులైన వారందరికీ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో రేషన్ షాప్ నం.21(నార్త్) డీలర్ దివ్యనామ్ దేవ్‌వాడ, డివిజన్ నం.36 కార్పొరేటర్ మాస్టర్ శంకర్, ఏఎస్ఓ రవి రాథోడ్, సౌత్ ఎంఆర్ఓ బాల్‌రాజ్, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం గౌ౹వ అధ్యక్షులు పొల్కం గంగాకిషన్, కార్పొరేటర్ ఎర్రం సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయు భూమిని కాపాడండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాలోని గిరిరాజ్ కళాశాల ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్‌రామ్ మాట్లాడుతూ.. హెచ్‌సీయు 400 ఎకరాల భూవివాదంపై తెలంగాణ విద్యార్థి పరిషత్ తెలంగాణ ప్రభుత్వ "దిష్టిబొమ్మ" దహనం చేశారు. హెచ్‌సీయు భూమిని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో కాజేయాలని చూస్తోందని ఈ తప్పుడు ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సుజిత్, ధర్మేందర్, మహేష్, యశ్వంత్ గౌడ్, సిద్దు, ఆరియన్, తదితరులు పాల్గొన్నారు.

మధ్య దళారులను నమ్మొద్దు

- చైర్మన్ చింత శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న పలువురు

రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని చైర్మన్ చింత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లి సొసైటీ పరిధిలో మెంట్రాజ్‌పల్లి, సాంపల్లి, సాంపల్లి తండా, ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి సహకార సొసైటీలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ చింత శ్రీనివాస్‌రెడ్డి, నోముల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం నెలకొల్పిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంతోష్, సిఈవో తేజగౌడ్, క్యాషియర్ రాజన్న, సొసైటీ వైస్ చైర్మన్ నవీన్ డైరెక్టర్లు పవన్ కుమార్, హరిలాల్, అంతిరెడ్డి విజయ, శంకర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీతో టీపీసీసీ అధ్యక్షులు భేటీ

నవతెలంగాణ-కంఠేశ్వర్



పార్లమెంట్ హాల్‌లో టీపీసీసీ అధ్యక్షు లు మహేష్ కుమార్‌గౌడ్ నేతృత్వంలో లోక్ సభ ప్రతిపక్ష నేత ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీతో తెలంగాణ బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఎంపీ అనిల్ యాదవ్, విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు గురువారం భేటీ అయ్యారు. తెలంగాణ కుల ఘనన చేపట్టి అసెంబ్లీలో బిల్లు పెట్టి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన విషయాలు, బుధవారం ఢిల్లీ జంతర్, మంతర్ వద్ద బిసి సంఘాల దీక్ష తదితర అంశాలను వివరించిన టీపీసీసీ అధ్యక్షులు, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచే అంశాలపై 9 షెడ్యూల్‌లో పెట్టించి అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ కోరారు.

జ్యోతిబాపూలే గొప్ప సాంస్కృతిక విప్లవకారుడు

- వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ, తదితరులు

సంఘసంస్కర్త, సాంస్కృతిక విప్లవకారుడు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు పేర్కొన్నారు. గురువారం వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ యూనివర్సిటీలో భారత జాతీయ అభివృద్ధి అంశంపై 11న నిర్వహించే ఒకరోజు సెమినార్ బ్రోచర్‌ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి, ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, యుజిసి సెల్ డైరెక్టర్ ఆచార్య సిహెచ్ ఆంజనేయులు, బీసీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సిహెచ్ ఆరతి, కంట్రోలర్ ప్రొఫెసర్ సంపత్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే అట్టడుగు వర్గాలకు విద్య ద్వారానే జ్ఞానం వర్ధిల్లుతుందని అనేక పాఠశాలలను స్థాపించి తన భార్యకు చదువు చెప్పించి ఉపాధ్యాయురాలుగా మలిచిన మహోన్నతమైన వ్యక్తిని తెలిపారు. కార్యక్రమంలో కీలక ఉపన్యాసం చేయడానికి రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ మాడతి సీతారామమూర్తి, రిసోర్స్ పర్సన్స్‌గా ప్రొఫెసర్ సిహెచ్ ఆంజనేయులు, ప్రొఫెసర్ ఏ పున్నయ్య, డాక్టర్ ఏ.నీలిమ, డాక్టర్ ఎస్ స్వప్నలు పాల్గొంటారని పేర్కొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

- పిఎసిఎస్ చైర్మన్ న్యాలకంటి అబ్బన్న

నవతెలంగాణ-నవీపేట్

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి మద్దతు ధరను పొందాలని పీఏసీఎస్ చైర్మన్ న్యాలకంటి అబ్బన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సొసైటీ తరపున అన్ని రకాలుగా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, డైరెక్టర్లు గణేష్, సాదా శ్రీనివాస్, గంగోని రాము, గోపి, గంగాధర్, రైతులు, పాల్గొన్నారు.

c m y k